
పెద్దపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి


పెద్దపల్లి రూరల్ : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న దాసరి పుష్పలతారెడ్డి


జూలపల్లి : దాసరికి ఓటు వేయాలని కోరుతున్న రఘువీర్ సింగ్

# బీఆర్ఎస్‌తో యువతకు భరోసా

- **పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి**


ఎలిగేడు : పోచమ్మ గుడిద్వారం వద్ద బీఆర్ఎస్ నాయకులు మహిళలు

పెద్దపల్లి, నవంబర్ 5: యువత బంగారు భవిష్యత్‌కు భరోసా ఇచ్చేది బీఆర్ఎస్సేని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని నందన గార్డెన్‌లో ఆదివారం యువకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడారు. అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ యువత జీవితాల్లో వెలుగులు నింపే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను, తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవం తీశ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కొయ్యడ సతీశ్, యూత్ మండల అధ్యక్షుడు కొయ్యడ విక్రమ్, వైస్ ఎంపీపీ రాజయ్య, ధర్మపురి,సర్పంచ్‌లు తీగల సదయ్య, చుంచు సద య్య, ఎద్దు కుమారస్వామి, కారుపాకల మానస సంపత్, కిషన్, చీకటి స్వరూప పోచాలు, ఎంపీటీసీ సాయికృష్ణ, మండల గ్రామాల యూత్ అధ్య క్షుడు, యూత్ సభ్యులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లోకి గౌడ సంఘం అధ్యక్షుడు**

ఓదెల మండలం రూప్‌నారాయణ పేట గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు అరెల్లి సమ్మయ్యగౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపల్లిలోని క్యాంపు కార్యా లయంలో సమ్మయ్యగౌడ్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నస్పూరి రామస్వామి, దేవేందర్‌రావు, శ్యామ్‌రావు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటేయండి...**

పెద్దపల్లిలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని దాసరి ప్రశాంత్‌రెడ్డి ప్రజలను కోరారు. పెద్దపల్లిలోని 20వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. 32వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రేవెళ్లి స్వామి, కొంతం భాస్కర్, సిరవేణి లవణ్, గణపతి రాజేశ్, గాండ్ల చంద్రమౌళి, నలిగేటి కొమురయ్య,యాద తిరుపతయ్య, ఎర్రం నిరంజన్, దేవరకొండ రవి, టాంక్ జైదేవ్, ఎండీ సైలానీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ముమ్మర ప్రచారం..జనంతో మమేకం**

పెద్దపల్లి టౌన్ నవంబర్ 5: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఊరూరా ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. గడపగడపకూ వెళ్లి సర్కారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ ప్రగతి కొనసాగాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. పెద్దపల్లిలో 11వ వార్డు కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్ గణేశ్‌నగర్ ఆధ్వర్యంలో నాయకులు పూదరి చందు, పెర్క కనకయ్య, ఏండీ అజ్మత్, వైద శ్రీనివాస్, అనిల్ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

**సుద్దాలలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 5: సుల్తానాబాద్ మండలం సుద్దాలలో ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి కార్యకర్తలతో కలిసి గల్లీగల్లీ కలియదిరిగారు. కారు గుర్తుకు ఓటేసి దాసరిని భారీ మెజర్టీతో గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసర్ల అంజలి, ఎంపీటీసీ నిర్మల, ఉపసర్పంచ్ రాజు, నాయకులు శ్రీనివాస్‌రావు, సంపత్, బొంకురి ఐలయ్య, శ్రీనివాస్, మోహన్, కిషన్ రావు, సుధాకర్ రావు, మహేందర్‌రెడ్డి, సతీశ్, తిరుపతి, పోచాలు, శంకర్, ఐలయ్య, రవి, ఓదెలు, సదయ్య ఉన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

జూలపల్లి, నవంబర్ 5 : బీఆర్ఎస్ తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతు పలికి భారీ మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దాపూర్‌లో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు లాల్‌మహ్మద్, నాడెం మల్లారెడ్డి, పొలవేని సతీశ్, ఫజలుల్లా, తుమ్మ సత్యం, అమరగాని శ్రీనివాస్ గౌడ్, బండి రాజయ్య, మెండె మల్లేశం, పెద్ది భరత్, అంకూస్, మేర శ్రీనివాస్, తాజొద్దీన్, ఒల్లాజి స్వామి, షాబొద్దీన్ పాల్గొన్నారు. పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ పెద్దపల్లి సత్యసాగర్, గ్రామాధ్యక్షుడు పూరెల్ల గంగయ్య, నాయకులు తొగరు శ్రీనివాస్, కొండపెల్లి కృష్ణమూర్తి, గడ్డమీద శ్రీనివాస్, మద్దెల స్వామి, దాడి నాగరాజు, ఉయ్యాల వెంకటేశ్, జేకే శేఖర్‌యాదవ్, కల్లెపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

ఎలిగేడు, నవంబర్ 5: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కవ్వంపెల్లి లక్ష్మి-దుర్గయ్య పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేశారు.

పెద్దపల్లి రూరల్, నవంబర్ 5: పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలతారెడ్డి కోరారు. గోపయ్యపల్లిలో బీఆర్ఎస్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాతుమంజుల సదయ్య, నాయకులు లావణ్యరెడ్డి, మంజుల, శారద, సతీశ్, బానోత్ శంకర్‌నాయక్, నేరెళ్ల మొండయ్య, దాతు తిరుపతి, మర్రి రాజేశం యాదవ్, మర్రి మొండయ్య, దుర్గం పోచయ్య, కొమ్మ ఓదెమ్మ, బోయిని రమ, బోయినిరాధ, మర్రి మల్లక్క, దాతు ఉమారాణి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, నవంబర్5: కాల్వశ్రీరాంపూర్, మంగపేట, వెన్నంపల్లి, అంకంపల్లి , మడిపల్లి కాలనీ, ఇద్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు బుర్ర తిరుపతిగౌడ్, సువర్ణ బిట్టు, రమేశ్, సదానందం, గుంపుల రాయమల్లు, బొమ్మ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఓదెల, నవంబర్ 5: కొలనూర్‌లో బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు, పెద్దపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఇంటిం టికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. దాసరిని గెలిపిస్తేనే ప్రగతి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సాత్తూరి రవి, మద్దెల శ్రీనివాస్, కరుణం, రమేశ్ పాల్గొన్నారు.


కాల్వశ్రీరాంపూర్: దాసరికి ఓటు వేయాలని కోరుతున్న రఘువీర్ సింగ్


పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఓదెల : కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సుల్తానాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఆర్థికసాయం

జూలపల్లి, నవంబర్ 5: జూలపల్లిలో బెజ్జంకి సాయిలు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సాయిలు అంత్యక్రియలకు రూ. 5 వేల నగదు అందజేసి ఉదారతను చాటుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు రఘువీర్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లోక రవీందర్‌రెడ్డి, అంకూస్, తుమ్మ సత్యం, తాజొద్దీన్, గంగిపెల్లి మల్లయ్య, సతీశ్, నరేశ్, సాయి పాల్గొన్నారు.

## యువకుడు మృతి

పెద్దపల్లి టౌన్, నవంబర్ 5: పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో పిల్లి నరేశ్(28) చికిత్స పొందుతూ చనిపోయాడు. నరేశ్ డెంగ్యూ పాజిటివ్‌తో శనివారం రాత్రి 7గంటలకు శ్రీజ దవాఖానలో అడ్మిట్ అయ్యాడు. డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్ ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం చనిపోయాడు. నరేశ్ మృతికి పెద్దపల్లిలోని హాస్పిటల్ నిర్వాహకులే కారణమని కుటుంబ,గ్రామస్తులు దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. దవాఖాన యాజమాన్యం కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిహారంగా రూ. 4లక్షలు ఇస్తామని అంగీకరించినట్లు మహేశ్ తెలిపారు. నరేశ్ స్వగ్రామం మండలంలోని కనగర్తి సమీపంలోని కాపులపల్లి. అతనినికి ఏడాది క్రితం వివాహమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడు మృతితో గ్రామంలో విషాదం అలుముకున్నది.

## అథ్లెటిక్స్‌లో కనగర్తి విద్యార్థుల ప్రతిభ

ఓదెల, నవంబర్ 5: గ్రామీణ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కనగర్తి జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ విష్ణు తెలిపారు. ముద్దమల్ల అజయ్, రాయిళ్ల కళ్యాణి, రాయిళ్ల బాలరాజు, మనిచరణ్‌తేజ, గుంటి కావ్య ఎంపికైట్లు తెలిపారు. హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- **ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు**

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్5:పెద్దపల్లిలో ఈ నెల 7న నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు. మండలంలోని కొదురుపాకలో ఎంపీపీ ఆది వారం పర్యటించారు. సీఎం సభకు సంబం ధిం చి బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, దిశా నిర్దేశం చేశారు. పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఉపసర్పంచ్ మహేందర్ చారి, నాయకులు, బాలాజీ గౌడ్, మహేశ్, శ్రీనివాస్, విజయ్ గౌడ్, అశోక్ రావు, సత్తయ్య, సంపత్, కొమురయ్య, చంద్రయ్య, రాజయ్య, బాలాజీ, విక్రమ్‌రావు, తిరుపతి, శ్రీనివాస్, నరేశ్, పరశురాములుతో పాటు తదితరులు ఉన్నారు.